| కొరింథీ రెండవ పత్రిక-9వ అధ్యాయము | | 2nd Corinthians 9 |
|---|---|---|
| పరిశుద్ధుల కొరకైన ఈ పరిచర్యను గూర్చి మీపేర వ్రాయుటకు నాకగత్యములేదు. | 1 | For as touching the ministering to the saints, it is superfluous for me to write to you: |
| మీ మనస్సు సిద్ధమై యున్నదని నేనెరుగుదును. అందువలన సంవత్సరము నుండి అకయ సిద్ధపడి యున్నదని చెప్పి, నేను మిమ్మును గూర్చి మాసిదోనియ వారి యెదుట అతిశయ పడుచున్నాను. మీ ఆసక్తిని చూచి అనేకులు ప్రేరేపింపబడిరి. | 2 | For I know the forwardness of your mind, for which I boast of you to them of Macedonia, that Achaia was ready a year ago; and your zeal hath provoked very many. |
| అయితే మిమ్మును గూర్చిన మా అతిశయము ఈ విషయములో వ్యర్థము కాకుండునట్లు నేను చెప్పిన ప్రకారము మీరు సిద్ధముగా ఉండుటకై ఈ సహోదరులను పంపితిని. | 3 | Yet have I sent the brethren, lest our boasting of you should be in vain in this behalf; that, as I said, ye may be ready: |
| మీరు సిద్ధపడని యెడల ఒకవేళ మాసిదోనియ వారెవరైనను నాతో కూడ వచ్చి మీరు సిద్ధముగా ఉండకపోవుట చూచిన యెడల ఈ నమ్మిక కలిగియున్నందుకు మేము సిగ్గుపరచబడుదుము, మీరును సిగ్గుపరచబడుదురని ఇక చెప్పనేల? | 4 | Lest haply if they of Macedonia come with me, and find you unprepared, we (that we say not, ye) should be ashamed in this same confident boasting. |
| కావున లోగడ ఇచ్చెదమని మీరు చెప్పిన ధర్మము పిసినితనముగా ఇయ్యక ధారాళముగా ఇయ్యవలెనని చెప్పి, సహోదరులు మీ యొద్దకు ముందుగా వచ్చి దానిని జమ చేయుటకై వారిని హెచ్చరించుట అవసరమని తలంచితిని. | 5 | Therefore I thought it necessary to exhort the brethren, that they would go before unto you, and make up beforehand your bounty, whereof ye had notice before, that the same might be ready, as a matter of bounty, and not as of covetousness. |
| కొంచెముగా విత్తువాడు కొంచెముగా పంటకోయును, సమృద్ధిగా విత్తువాడు సమృద్ధిగా పంట కోయును అని ఈ విషయమై చెప్పవచ్చును. సణుగుకొనకయు బలవంతముగా కాకయు, | 6 | But this I say, He which soweth sparingly shall reap also sparingly; and he which soweth bountifully shall reap also bountifully. |
| ప్రతివాడును తన హృదయములో నిశ్చయించు కొనిన ప్రకారము ఇయ్యవలెను దేవుడు ఉత్సాహముగా ఇచ్చువానిని ప్రేమించును. | 7 | Every man according as he purposeth in his heart, so let him give; not grudgingly, or of necessity: for God loveth a cheerful giver. **Prov 22:9** |
| మరియు అన్నిటియందు ఎల్లప్పుడును, మీలో మీరు సర్వ సమృద్ధిగలవారై, ఉత్తమమైన ప్రతి కార్యము చేయుటకు దేవుడు మీయెడల సమస్త విధములైన కృపను విస్తరింప చేయగలడు. | 8 | And God is able to make all grace abound toward you; that ye, always having all sufficiency in all things, may abound to every good work: (As it is written, |
| ఇందువిషయమై అతడు వెదజల్లి దరిద్రులకిచ్చెను, అతని నీతి నిరంతరము నిలుచును అని వ్రాయబడి యున్నది. | 9 | **He hath dispersed abroad; he hath given to the poor: his righteousness remaineth for ever. Psa 112:9** |
| విత్తువానికి విత్తనమును తినుటకు ఆహారమును దయచేయు దేవుడు మీకు విత్తనము దయచేసి విస్తరింపజేసి మీరు ప్రతి విషయములో పూర్ణౌదార్య భాగ్యము గలవారగునట్లు, మీ నీతిఫలమును వృద్ధిపొందించును. | 10 | Now he that ministereth seed to the sower both minister bread for your food, and multiply your seed sown, and increase the fruits of your righteousness;) |
| ఇట్టి ఔదార్యము వలన మా ద్వారా దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లింపబడును. | 11 | Being enriched in every thing to all bountifulness, which causeth through us thanksgiving to God. |
| ఏలయనగా ఈ సేవను గూర్చిన పరిచర్య పరిశుద్ధుల అక్కరలకు సహాయము కలుగజేయుట మాత్రమే కాకుండా అనేకులు దేవునికి చెల్లించు కృతజ్ఞతాస్తుతుల మూలముగా విస్తరించుచున్నది. | 12 | For the administration of this service not only supplieth the want of the saints, but is abundant also by many thanksgivings unto God; |
| ఏలాగనగా, క్రీస్తు సువార్తను అంగీకరింతుమని ఒప్పుకొనుట యందు మీరు విధేయులైనందు చేతను వారి విషయమును అందరి విషయమును ఇంత ఔదార్యముగా ధర్మము చేసినందు చేతను ఈ పరిచర్య మూలముగా మీ యోగ్యత కనబడినందున వారు దేవుని మహిమ పరచుచున్నారు. | 13 | Whiles by the experiment of this ministration they glorify God for your professed subjection unto the gospel of Christ, and for your liberal distribution unto them, and unto all men; |
| మరియు మీ యెడల దేవుడు కనబరచిన అత్యధికమైన కృపను చూచి, వారు మీ నిమిత్తమై ప్రార్థన చేయుచు, మిమ్మును చూడవలెనని ఎక్కువ కోరిక గలవారైయున్నారు. | 14 | And by their prayer for you, which long after you for the exceeding grace of God in you. |
| చెప్పశక్యము గాని ఆయన వరమును గూర్చి దేవునికి స్తోత్రము. | 15 | Thanks be unto God for his unspeakable gift. |